క్లుప్తంగా

ముగిసిన సప్తాహ మహోత్సవం



సప్తాహ మహోత్సవ పూజల్లో పాల్గొన్న భక్తులు

బిక్కవోలు: ఆరికరేవుల గ్రామంలో కొలువైన వరసిద్ధి వినాయక ఆలయంలో గణపతి నవ రాత్ర మహోత్సవాల సందర్భంగా శ్రీరామ సప్తాహ మహోత్సవం నిర్వహించారు. ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గురు వారం రాత్రి సీతారాములకు పవళింపు సేవ జరిపారు.

దాతను సత్కరించిన కమిటీ



సూర్యనారాయణరెడ్డి దంపతులను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

బిక్కవోలు: ఆరికరేవులు గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించే తొం డాపు సూర్యనారాయణ రెడ్డి, శ్రీలత దంపతు లను శుక్రవారం ఘనంగా సత్కరించారు. గణపతి నవరాత్ర ఉత్సవాల సందర్భంగా వెలంపేటలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఉత్సవ కమిటీ, వెలమ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూర్యనారాయణరెడ్డి దంపతులు.. స్వామివా రికి ఐదు రకాలు ప్రసాదాలు అందించారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం



మద్యం బాటిళ్లు, నిందితుడితో ఎక్సైజ్ సిబ్బంది

రంగంపేట: అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ సుధ తెలిపారు. ఆమె శుక్రవారం సాయంత్రం మాట్లాడుతూ ప్రొహిబిషన్ అం డ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అనపర్తి మం డలం పెడపర్తిలో దాడులు నిర్వహిం చామన్నారు. అక్కడి బెల్టు షాపుల్లో అక్రమంగా విక్రయిస్తున్న 51 మద్యం బాటిళ్లను స్వా. దీనం చేసుకుని, తేతల వీర్రాఘవరెడ్డిని అరెస్టు చేశామన్నారు.

పేకాట శిబిరంపై దాడి

రాజానగరం: మండలంలోని చక్రద్వారబంధం నుంచి రాధేయపాలెం వెళ్లే మార్గంలో ఉన్న తోటలలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై స్థానిక పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఈ సందర్భంగా రాజానగరం, గండేపల్లి, సామర్ల కోటకు చెందిన ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న ఒక కారు, మూడు బైకులు, ఒక ఆటో, ఏడు సెల్‌ఫోన్లతో పాటు రూ.5500 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై సత్యనారాయణ తెలిపారు. నిందితు లను కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

ఘనంగా అన్నసమారాధనలు

బిక్కవోలు: గణపతి నవరాత్ర ఉత్సవాల సం దర్భంగా పందలపాకలోని సరిపల్లిపేట వద్ద కొలువైన వినాయక ఆలయంలో శుక్రవారం అన్నసమారాధన నిర్వహించారు. అలాగే తొస్సిపూడిలోని వినాయక ఆలయం వద్ద అన్నదానం జరిగింది. కార్యక్రమంలో వైఎ స్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లమిల్లి త్రినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ తేతలి జగ్గిరెడ్డి, ఉప సర్పంచ్ దార్వంపూడి వీర వెంకట రామారెడ్డి (తంబి), నందిని చారిటబుల్ ట్రస్ట్ అధినేత కొవ్వూరి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో పాటలో 9 కేజీల లడ్డూను గ్రామానికి చెందిన కర్రి అప్పారావు రూ.8 వేలకు దక్కించుకున్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

అనపర్తి: స్థానిక ఎంఎస్ఆర్ జూనియర్ కళాశా లలో శుక్రవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత భవిష్య త్తను తీర్చిదిద్దేది అధ్యాపకులే అన్నారు. గురు పూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిం చారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ తాడి సతీష్‌రెడ్డిలను అభినందిం చారు. కార్యక్రమంలో ఎంఎస్ఆర్ విద్యాసం స్థల వ్యవస్థాపకుడు మల్లిడి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతాఫలం.. సిరుల వర్షం

- హైవే పక్కనే జోరుగా విక్రయాలు
- సీజన్‌లో రూ.ఏడున్నర కోట్ల వరకూ లావాదేవీలు
- తోటలు అంతరిస్తుండడంతో పెరిగిన డిమాండ్



జాతీయ రహదారిపై విక్రయానికి సిద్ధం చేసిన సీతాఫలాలు

రాజానగరం: రుచిలో సిమ్లా ఆపిల్‌ను మరపించే చాగల్నాడు కస్టర్డ్ ఆపిల్ (సీతాఫలం)కు జిల్లాలోనే కాదు దేశ రాజధాని ఢిల్లీలో కూడా మంచి పేరు ఉం ది. అయితే ఈ ప్రాంతంలో విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ కారణంగా ఆ తోటలు అంతరించిపో తున్నాయి. ఫలితంగా సీజన్‌లో దొరికే చాగల్నాడు సీతాఫలాలకు కొరత ఏర్పడి డిమాండ్ పెరిగిపో యింది. చాగల్నాడు ప్రాంతంలో తోటలు (మామిడి, జీడిమామిడి తోటలతో కలిసి ఉం టాయి) తరిగిపోవడంతో సీతాఫలాల దిగుబడి అంతంత మాత్రంగానే ఉంటోంది. సీతాఫలాలు పక్వానికి రావాలంటే శీతలంతో పాటు వర్షాలు కురుస్తూ ఉండాలి. ఈ కారణంగానే ప్రస్తుతం ఈ ప్రాంతంలో అక్కడక్కడా లభిస్తున్న సీతాఫలాలతో ఏజెన్సీ ప్రాంతంలో విరివిగా దొరుకుతున్న సీతాఫ లాలను జోడించి వ్యాపారులు స్థానికంగా మార్కెట్ చేస్తున్నారు. ఇక్కడ నుంచే జిల్లాలలోని పలు ప్రాం తాలకు రవాణా అవుతున్నాయి. ఈ విధంగా సీజ న్‌లో సీతాఫలాల క్రయ విక్రయాల ద్వారా సుమారు రూ.7.5 కోట్ల మేరకు వ్యాపార లావాదే వీలు జరుగుతాయని అంచనా.

నాటికి, నేటికి ఎంతో తేడా

రెండు దశాబ్దాల క్రితం జాతీయ రహదారి విస్తర ణకు ముందు ఈ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా సీతాఫలాలు తోటలు విస్తారంగా ఉండేవి. రాత్రి సమయాలలో బస్సుల్లో ప్రయాణించే వారికి లైటిం గ్‌లో సీతాఫలాలు నిగనిగలాడుతూ కనిపించేవి. అంతేకాదు సీజన్‌లో దివాన్ చెరువు కూడలి క్రయ, విక్రయదారులతో కిక్కిరిపోయేది. ఒక్కో సమయం లో ట్రాఫిక్ జామ్ కూడా ఏర్పడేది. అయితే నేడు ఆ పరిస్థితులు లేవు. మార్కెట్‌లో ప్రస్తుతం లభిస్తున్న సీతాఫలాలలో చాగల్నాడు ఫలాలు ఏవో, ఏజెన్సీ ఫలాలు ఏవో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. వీటి మధ్య ఉన్న తేడా స్థానికులకే మాత్రమే కొంత అవగాహన ఉంటుంది. దీనితో జాతీయ రహ దారిపై ఏర్పాటు చేసిన దుకాణాల్లో ప్రయాణికులు చాగల్నాడు ఫలాలుగానే భావించి ఎక్కువగా కొను గోలు చేసుకుని, తమ ప్రాంతాలకు తీసుకుపోతుం టారు.

ధర అధికం

తోటలు విస్తారంగా ఉన్న సమయంలో వంద సీతాఫలాలను రూ.50 నుంచి రూ.వందకు విక్ర యించే వారు. కానీ నేడు ఆ ధరకు అడిగితే ఎగా దిగా చూస్తారు. ఎందుకంటే వందల లెక్కన కొను గోలు చేసే రోజులు పోయాయి. మామిడి పండ్ల మాదిరిగా డజను, పాతిక, పరక చొప్పున కొనాల్సి వస్తుంది. గతంలో మాదిరిగా వంద ఫలాలు కొనా లంటే రూ. 2,500 పైనే ధర పలుకుతుంది. అంత మొత్తం పెట్టలేక చాలామంది డజన్ల లెక్కన కొను గోలు చేస్తున్నారు. కాయల సైజులను బట్టి పరక, డజను లెక్కల్లో డజను రూ.300 నుంచి రూ.500 వరకు విక్రయిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి వీటిని కొందరు స్థానిక వ్యాపారులు హోల్‌సేల్‌గా తీసుకువచ్చి, జాతీయ రహదారి వెంబడి ఉన్న స్టాళ్లకు సరఫరా చేస్తున్నారు.

అక్టోబర్ చివరిలో షోలాపూర్ ఫలాలు

దసరా ఉత్సవాల సమయంలో చాగల్నాడు సీతా ఫలాలు అందుబాటులోకి వస్తాయి. అయితే ప్రస్తుతం తోటలు అంతరించి పోతుండడంతో అవి మార్కెట్‌లోకి ఎప్పుడు వచ్చాయో, ఎప్పుడు అయి పోయాయనే విషయం కూడా తెలియడం లేదు. ఈ సీజన్ ప్రారంభంతో ఏజెన్సీ సీతాఫలాలను చాగ ల్నాడు మార్కెట్‌కి వస్తే, ఆఖరులో (అక్టోబరు, నవంబరు) వ్యాపారులు షోలాపూర్ నుంచి దిగుమతి చేసుకుని తమ వ్యాపారాలు కొనసాగి స్తుంటారు. ఇవి చూడటానికి చాగల్నాడు సీతాఫ లాల మాదిరిగానే నిగనిగలాడుతూ కనిపిస్తుం టాయి. దీనితో ఈ సీజన్‌లో షోలాపూర్ కాయల ద్వారా సుమారు రూ.కోటి వరకూ వ్యాపార లావా దేవీలు జరుగుతాయని ఒక అంచనా. దివాన్ చెరువు పండ్ల మార్కెట్‌కు షోలాపూర్ నుంచి వచ్చే ఆపిల్, దానిమ్మ కాయల లోడులో వీటిని తీసుకు వస్తుంటారు.

ఎందరికో ఉపాధి

సీతాఫలాల ద్వారా సీజన్‌లో ఎందరికో జీవనోపాధి లభిస్తుంది. రాజానగరం నుంచి రాజమహేంద్ర వరం వరకు జాతీయ రహదారి వెంబడి విరివిగా వెలిసిన దుకాణాలతో పాటు సైకిళ్ల పైనా, తోపుడు బళ్లపైన జిల్లా అంతటా వీటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు కొనుగోలు చేస్తున్నారు. చాగల్నాడు సీతాఫలాలు నిల్వకు ఆగవు. పక్వానికి వచ్చిన వెంటనే కళ్లు విచ్చుకున్నట్టుగా నిగనిగలా డుతూ కనిపిస్తాయి. అయితే ఏజెన్సీ సీతాఫలాలు నిల్వకు వారం రోజుల వరకు ఉంటాయి.

ఏటా రూ.7.50 కోట్ల టర్నోవర్

ఈ సీజన్‌లో సీతాఫలాల వ్యాపారం రూ.ఏడున్నర కోట్లు దాటుతుందని ఒక అంచనా. జూలై నుంచి అక్టోబర్ వరకూ ఏజెన్సీ సీతాఫలాలను దిగుమతి చేసుకుని, రూ.4.50 కోట్లకు పైబడి వ్యాపారం చేస్తుంటారు. ఇక తోటలు తగ్గినా గానీ చాగల్నాడు సీతాఫలాల ద్వారా ఈ సీజన్‌లో (అక్టోబరు) రూ.రెండు కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు జరు గుతాయని వ్యాపారులు చెబుతున్నారు. అలాగే సీజన్‌లో చివరిలో వచ్చే షోలాపూర్ సీతాఫలాల ద్వారా కూడా రూ.1.15 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతుందంటున్నారు. ఏ విధంగా చూసిన ఈ సీజన్‌లో సీతాఫలాల ద్వారా జిల్లాలో రూ. ఏడు న్నర కోట్ల వరకు వ్యాపారం జరుగుతుంది.

సీజన్‌లో దొరికే ఫలాలు తినాలి



సీజన్‌లో దొరికే ఫలాలను ఆరగించడం వలన ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలు ఉంటాయి. ప్రకృతి మనకు సీజనల్ వారీగా వచ్చే రుగ్మతల నుంచి నివారణగా ఫలాలను ప్రసాదిస్తుంది. ముఖ్యంగా ఈ సీజన్‌లో సీతాఫలాలను తీసుకోవడం వలన ఆరోగ్యపరంగా కూడా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అందుకనే వీటికి మార్కెట్‌లో డిమాండ్ ఉంటుంది.

– అద్దంకి సీతారామమ్మ, అచ్యుతాపురం

నిర్లక్ష్యం చెయొద్దు



నేటి ఆధునిక సమాజంలో అంతా రెడీమేడ్ ఫుడ్ లకు అలవాటు పడటం వలన జబ్బుల బారిన పడుతున్నారు. ఆస్పత్రులలో చేరి, పండ్లు తిని నయం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిజా నికి సీజనల్‌గా దొరికే పండ్లను నిర్లక్ష్యం చేయకుండా, ఒక్కసారైనా వాటిని తింటే సీజనల్‌గా వచ్చే రుగ్మతల నుంచి తప్పించుకోవచ్చు.

– సత్తి త్రిమూర్తులు, ఆలమూరు

గణపతి విగ్రహాల నిమజ్జనం



రంగంపేటలో ఊరేగిస్తున్న గణేశ్ విగ్రహం

రంగంపేట: మండలంలోని పలు గ్రామాలలో నెలకొల్పిన వినాయక విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేశారు. ముందుగా మండపాల్లో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, యువకుల నృత్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. అనంతరం చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. కొన్ని విగ్రహాలను రాజమహేంద్రవరంలో గోదావరిలో కలపడానికి తీసుకువెళ్లారు. అంతకు ముందు ఆయా మండపాల వద్ద లడ్డూల వేలం నిర్వహించారు.

సరస్వతీ విగ్రహం అందజేత



సరస్వతి విగ్రహాన్ని అందజేసిన విద్యార్థులు

రాజానగరం: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పుర స్కరించుకుని తమకు విద్యాబుద్ధులు నేర్పిన విద్యాలయానికి సరస్వతి విగ్రహాన్ని విద్యా ర్థులు బహూకరించారు. కానవరంలోని గాయత్రీ స్కూలులో 10వ తరగతి చదువు తున్న విద్యార్థులంతా కలసి తమ పాకెట్ మనీ నుంచి కొంత మొత్తాన్ని సేకరించారు. దానితో పాఠశాల ప్రాంగణంలో ప్రతిష్ఠించేందుకు విగ్ర హాన్ని కొనుగోలు చేశారు. దానిని శుక్రవారం తమ గురువులకు అందజేశారు.

యూరియా, రైతు సమస్యలపై 9న పోరుబాట

- ఎన్నికల ముందు వాగ్దానాలు, తర్వాత మోసాలు
- కూటమి ప్రభుత్వానిది అసమర్థ పాలన
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: రాష్ట్రంలో యూరియా కొరతతో పాటు పలు రైతు సమ స్యలపై కూటమి ప్రభుత్వ అసమర్థతను నిలదీస్తూ రైతులతో కలసి ఈ నెల 9న నిర సన చేపట్టనున్నట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర సహాయం లేకుండానే ఏడాదికి రూ.20 వేలు ఇస్తానని ఎన్నికల ముందు చం ద్రబాబు నాయుడు చెప్పారన్నారు. మొదటి ఏడాది రైతు భరోసా ఎగవేయడంతో, రెండో ఏడాదికి రెం డేళ్లది కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టం, బీమా సొమ్ములు, యూరియా ఎరువుల సరఫరా వంటి కీలక అంశాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రకృ తి విపత్తుల్లో పంట నష్టపోతే ప్రభుత్వమే బీమా చెల్లించి పంట నష్టం అందించేదన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలు సమయానికి ఇచ్చేవారన్నారు.ఈ ప్రభుత్వం లో బీమా ప్రీమియాన్ని కూడా రైతుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రైతు వ్యతి రేక పరిస్థితులపై వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 9వ తేదీ మంగళవారం రాజమహేం ద్రవరం ఆర్డీఓ కార్యాలయంలో రైతులతో కలిసి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

పెదపూడి: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మం డలాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

- అనపర్తి మండల కమిటీకి జనరల్ సెక్రటరీ లుగా నల్లమిల్లి రంజిత్ కుమార్ రెడ్డి, నల్లమిల్లి నారాయణ రెడ్డి, ట్రెజరర్‌గా పాదూరి డేవిడ్ రాజ్, సెక్రటరీలుగా సామంతుల విజయలక్ష్మి, పడలా వెంకటరెడ్డి(వేణు), బండారు శ్రీనివాస రావు, పడాల శ్రీనివాసరెడ్డి (జగన్), కర్రి విజయ భాస్కరరెడ్డి, చిట్టేటి గణపతి రామా రావు, ఎస్‌వీవీ సత్యనారాయణ, తేతల రామకృ ష్ణారెడ్డి (యాసిడ్ రాము), అఫీషియల్ స్పోక్ పర్సన్‌గా నల్లమిల్లి వెంకటరెడ్డి నియమితు లయ్యారు.
- బిక్కవోలు మండల జనరల్ సెక్రటరీగా కేతా సుబ్రహ్మణ్యం, ట్రెజరర్‌గా సత్తి శ్రీనివాసరెడ్డి, సెక్రటరీలుగా జి.సూర్యనారాయణ, ఎల్.సు బ్బారావు, పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, సత్తి సూరా రెడ్డి, కె.చినబాబు, బామిరెడ్డి వెంకన్నబాబు, రేలంగి మల్లేశ్వరరావు, యామన సతీష్‌కుమార్, ముప్పిడి మురళీ కృష్ణ, మునుసూరి శంకర్, అఫీషియల్ స్పోక్ పర్సన్లుగా గండి నాగ వెంకట రమణ, డి.నూకరాజును నియమించారు.
- రంగంపేట మండల జనరల్ సెక్రటరీగా మేడి శెట్టి రవిశంకర్, ట్రెజరర్‌గా ప్రగాడరెడ్డి గౌరీ శం కర్, సెక్రటరీలుగా కొండేపూడి చినసత్యనారా యణ, జె.సత్యనారాయణ, దుప్పలపూడి చిట్టి బాబు, మాచిన గోపాలకృష్ణ, కొండ విజయ, బి.వీర్రాజు, అడపా శ్రీనివాసరావు, ఎల్.దు ర్గయ్య, ఎం.వెంకన్నబాబు, మద్దాల ఏసుదాసు, జంధ్యాల దుర్గారావు, అఫీషియల్ స్పోక్ పర్స న్లుగా జి.మునీష్, ఎస్.గంగాదేవి తదితరులు నియమితులయ్యారు. వీరికి నియోజకవర్గం కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనా రాయణరెడ్డి, ఇతర పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

పోలవరం నిర్వాసితులకు నిత్యావసరాల పంపిణీ

రాజమహేంద్రవరం రూరల్: భారతీయ జీవిత బీమా సంస్థ 69వ బీమా వారోత్సవాలలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం పోలవరం నిర్వాసితుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. దేవీపట్నం మండలం గానుగొలగొంది, మూలపాడు గ్రామాల్లో రాజమండ్రి ఎల్‌ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు, సర్పంచ్ కుంజం రాజమణి చేతుల మీదుగా వీటిని అందించారు. సత్యనారాయణ సాహు మాట్లాడుతూ వంద మం ది నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేశామ న్నారు. ప్రతి ఒక్కరూ ఎల్‌ఐసీ ద్వారా జీవితానికి బీమా రక్షణ కల్పించుకోవాలన్నారు. అలాగే ఎల్ ఐసీ డివిజనల్ కార్యాలయంలో ఉద్యోగులకు క్విజ్, అంత్యాక్షరి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సేల్స్ మేనేజర్ ఎస్ఎస్ఎస్ శర్మ, గోకవరం బ్రాంచి మేనేజర్ డి.సూర్యనారాయణ, ఏబీఎం కోటేశ్వరరావు, మేనే జర్లు రేఖ, రంగనాయకులు, కిరణ్, సుధాకర్, కిశోర్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

ప్రకాశం నగర్: కార్పొరేట్ కంపెనీలకు ఆగమేఘాల మీద జీవోలు ఇస్తున్న కూటమి ప్రభుత్వం.. కార్మి కులకు కనీస వేతనాలు ఇచ్చేందుకు చర్యలు చేప ట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్ డిమాండ్ చేశారు. శ్యామలా సెంటర్‌లో సంఘ అధ్యక్షుడు సుందర్ బాబు అధ్యక్షతన శుక్రవారం సీఐ టీయూ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ బహుళ జాతీ కంపెనీ అయిన బెస్ట్ ప్రైజ్ సంస్థ రాత్రి 11 నుంచి ఉదయం 6 గంటల వరకు లోడింగ్, అన్ లోడింగ్, బిల్లింగ్ వంటి కార్యక లాపాలు నిర్వహించుటకు కూటమి ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. గత 12 సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల కోసం ప్రభు త్వానికి ఎన్నిసార్లు విజ్ఞాప్తి చేసిన పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కార్పొరేట్ కంపె నీలకు అనుకూలంగా పనిచేస్తుందన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

అనపర్తి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అన పర్తి యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం గురుపూజో త్సవం ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షుడు పీవీ ఎస్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించారు. అనంతరం జ్యోస్యభట్ల వెంకట సూర్యనారాయణమూర్తి, పంపన కిశోర్ కుమార్‌లను సత్కరించారు. సంఘం కార్యదర్శి గొలుగూరి రామా రెడ్డి, కె.సాల్మన్ రాజు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర కీలకమన్నారు.

ఇసుక లారీలపై నిఘా

సీటీఆర్ఐ: ఇసుక తరలింపులో నిబంధనలు పాటిం చని లారీలకు అధికారులు జరిమానా విధించారు. ఒక లారీని సీజ్ చేయడంతో పాటు మరో రెండిం టికి జరిమానాలు విధించారు. వివరాల్లోకి వెళితే.. కలెక్టర్ ప్రశాంతి శుక్రవారం నగరంలోని పర్యటి స్తున్న సమయంలో పరిమితికి మించి ఇసుకతో వెళుతున్న లారీ కనిపించింది. దానిపై టార్పలిన్ కూడా కప్పకపోవడంతో ఇసుక జారి పోతోంది. అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంటనే రవాణా శాఖాధికారి సురేష్‌కు ఆదేశాలు జారీ చేశారు.

మోక్ష మార్గం.. ప్రవక్త జీవితం



బిక్కవోలులో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



పందలపాక మసీదులో మాట్లాడుతున్న గౌసీ రిజ్వి

బిక్కవోలు: మహ్మద్ ప్రవక్త జీవితం మోక్ష మార్గమని మహ్మద్ షహజాద్ అష్రఫి అన్నారు. బిక్కవోలు గ్రామంలోని ఇమామ్ మదీనా మసీ దులో శుక్రవారం ప్రవక్త జయంతి సందర్భంగా మిలాద్ – ఉన్ – నబీ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన ముస్లింలు ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అష్రఫి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న అణగారిన వర్గాలను ఆదుకోవాలని ప్రవక్త ఉపదేశించారన్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా శాంతి మంత్రాన్ని వీడరా దన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలోని షేక్ మహబుబ్ జానీ, షేక్ అక్రమ్ బాషా పాల్గొన్నారు.

శాంతి మార్గంలో పయనిద్దాం

మహ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో పయని ద్దామని పందలపాకలోని అహలెసున్నత్‌వల్ జమాత్ జామియా మసీదులో ఇమామ్ షేక్ గూలమ్ గౌసీ రిజ్వి అన్నారు. మిలాద్ – ఉన్– నబీ సందర్భంగా ఆ మసీదులో ప్రత్యేక పార్థన చేశారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం



కాకినాడలో కలెక్టర్ షణ్మోహన్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న సాయిబాబు



రాజమహేంద్రవరంలో కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న పవన్ కుమార్ (వెలుగుబంద)



యువరాజారెడ్డి (పందలపాక పీడీ)



రామారెడ్డి (తుమ్మలపల్లి), షరీఫ్ (మోక్లూరు)



రమణబాబు (చంద్రేడు)



ఎ.వెంకటరెడ్డి (అనపర్తి)



సీతామహాలక్ష్మి (పులగుర్త)



వి.పద్మశ్రీ (పీరా రామచంద్రపురం)



లూథర్‌పాల్ (కుతుకులూరు)

రాజానగరం/బిక్కవోలు/అనపర్తి/పెదపూడి/రం గంపేట: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అనపర్తి, రాజానగరం నియోజకవర్గాల్లోని పలు వురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డులు అందుకున్నారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మె ల్యేలు, అధికారులు చేతుల మీదుగా అందుకు న్నారు. ఈ సందర్భంగా సహోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

- రాజానగరం మండలం వెలుగుబంద ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బాస్కెట్ పవన్ కుమార్, పెదపూడి మండలం పుట్టకొండ గ్రామం శివారు గరువుమీద ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కాకర్ల సాయిబాబు అవార్డులు అందుకున్నారు.
- అనపర్తి బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యా యుడు పి.వెంకటరెడ్డి, పులగుర్త హైస్కూల్ హెచ్ ఎం కె.సీతామహలక్ష్మి, పీరా రామచంద్రాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని వి.పద్మశ్రీ, కుతుకులూరు ఎంపీపీ పాఠశాల ఎస్‌జీటీ కండికట్ల లూథర్ పాల్‌కు అవార్డులు వరించాయి.
- రంగంపేట మండలం చంద్రేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంట రమ ణబాబు, వడిశలేరు హైస్కూల్‌కు చెందిన జి.ఇందు మతి, రంగంపేట హైస్కూల్‌కు చెందిన వీసీ జాకబ్, జి.దొంతమూరు హైస్కూల్ టీచర్ టి.కృష్ణ మోహన్, రంగంపేట హైస్కూల్ ఉపాధ్యాయిని వి.రమ్యసుధ, రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాళ్లపల్లి వెంకటే శ్వరరావు, సింగంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సీహెచ్ఎస్ గౌతంకృష్ణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు.

అధ్వానంగా పుంత రోడ్డు



నడవడానికి వీలు లేకుండా తయారైన రాపాక - చీపురుపల్లి పుంతరోడ్డు

సీతానగరం: మండలంలోని రాపాక – చీపురుపల్లి పుంత రోడ్డు వేయాలని రైతులు, రైతు కూలీలు డిమాండ్ చేస్తున్నారు. చీపురుపల్లి– చిన కొండే పూడి రోడ్డు నుంచి డంపింగ్ యార్డుకు వెళ్లే పుంత రోడ్డు రాపాక వరకూ ఉంది. ఈ రోడ్డు మీదుగా నిత్యం వందల మంది రైతులు, రైతు కూలీలు, గోకవరం, కోరుకొండ మండల గ్రామాలకు వెళ్లే వారు రాపాక పుంతరోడ్డు నుంచి డంపింగ్ యార్డు మీదుగా చీపురుపల్లి రోడ్డు ఎక్కుతారు. ఈ రోడ్డు రాపాక, రఘుదేవపురం ప్రజలకు దగ్గర దారి. ఈ రోడ్డును వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గ్రావెల్‌తో వేశారు. ఇప్పుడు పుంత రోడ్డు పూర్తిగా బురదతో నిండి వెళ్లడానికి వీలు లేకుండా తయారైంది. చిన కొండేపూడి పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్‌పై ఇదే రోడ్డు నుంచి డంపింగ్ యార్డుకు చెత్తను తర లిస్తుంటారు. దీనిపై వైఎస్సార్ సీపీ ఎంప్లాయీస్, పెన్షనర్ల విభాగం నియోజకవర్గం చైర్మన్ పోలి నాటి ఈశ్వరుడు ఆధ్వర్యంలో రోడ్డు వేయాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు.

రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని జయప్రదం చేయాలి

రాజమహేంద్రవరం సిటీ: జిల్లా కేంద్రమైన రాజమ హేంద్రవరానికి ఈ నెల 7వ తేదీన వస్తున్న రాజ్యాం గ పరిరక్షణ ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా మాల ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎల్‌వీ ప్రసాద రావు పిలుపు నిచ్చారు. కార్పొరేషన్ ఎదుట గల అం బేడ్కర్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుం చి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు రాష్ట్ర మాలల జేఏసీ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నగరానికి చేరుకుంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా క్రిమిలేయర్ రద్దు చేయా లని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాల ని, దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ అమలు చేయాలని, పెరిగిన ఎస్సీ జనాభాకు అనుగుణంగా 20 శాతం రిజర్వేషన్ పెంచాలనే ముఖ్యమైన డిమాండ్లతో ఈ ర్యాలీ జరుగుతోందన్నారు.